सत्यमेव जयते

# జీవవనరుల మరియు సంబంధిత పరిజ్ఞానం

## వినియోగం ద్వారా ఉత్పన్నమయ్యే ప్రయోజనాల పంపకం

## నియమ నిబంధనల, మార్గదర్శకాలు

## 2014

तेलंगाना राज्य जैव विविधता प्राधिकरण

National Biodiversity Authority, India

2003

UNEP

gef

TELANGANA STATE BIODIVERSITY BOARD


తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి

తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్



सत्यमेव जयते

# జీవవనరుల మరియు సంబందిత పరిజ్ఞానం

## వినియోగం ద్వారా ఉత్పన్నమయ్యే ప్రయోజనాల పంపకం

## నియమ నిబంధనల, మార్గదర్శకాలు

## 2014


జాతీయ జీవవైవిద్య ప్రాధికార సంస్థ
చెన్నై

తెలంగాణ రాష్ట్ర జీవవైవిధ్య మండలి
హైదరాబాద్

**సమీకరణ :**

**పర్యావరణం, అటవీ, వాతావరణ పరిరక్షణ మంత్రిత్వశాఖ, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ అధీకృత ఉత్తర్వు.**

**కొత్త ఢిల్లీ, 21 నవంబర్, 2014.**

### చట్టబద్ధ హెచ్చరిక

ఈ పత్రంలో సమకూర్చిన సమాచారానికి నిర్దేశాలు, ఆధారాలను సమకూర్చేందుకు అన్ని జాగ్రత్తలను తీసుకోవడమయింది. ఏదేని లేపం లేదా తప్పు దొర్లినట్లయితే అది పూర్తిగా ఉద్దేశరహిత, అప్రధానమయినదిగా ఉంటుంది. ఈ పత్రంలో సమకూర్చిన సమాచారం. ఎన్‌బిఏ యొక్క అభిప్రాయం, దృక్పథం లేదా సమర్థనగా భావించరాదు.


**డిజైన్ & లేఅవుట్** : **G. Sailu**



**కాపీరైట్** : **జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ 2014**



**ముద్రణ** : **గాయత్రి గ్రాఫిక్ పాయింట్**
బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 500 044.
సెల్ : 9246272581, 040-66772580
e-mail : gayatrigraphicpoint@gmail.com

# భారత ప్రభుత్వం రాజపత్రం

## అసాధారణం / ప్రత్యేకం

### 2వ భాగం - 3వ విభాగం ఉపవిభాగం (1)

## అధీకృత ఉత్తర్వులు

**సంఖ్య 612 కొత్త ఢిల్లీ, శుక్రవారం, నవంబర్ 21,2014 / కార్తీకం 30, 1936.**

**పర్యావరణం, అటవీ, వాతావరణ పరిరక్షణ మంత్రిత్వశాఖ, జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ అధీకృత ఉత్తుర్వు.**

**కొత్త ఢిల్లీ, 21 నవంబర్, 2014.**

**జి.ఎస్.ఆర్ 827 :-** (అ) 2002 జీవవైవిధ్య చట్టం (18E2013) లోని 21వ విభాగంలో ఉపవిభాగం 4తో బాటు 18వ విభాగంలో 1వ ఉపవిభాగంతో బాటు 64 విభాగాన్ని అనుసరించి నాగోయా ప్రోటోకాల్ ప్రకారం జీవవైవిధ్య సంరక్షణ, వాటి అంశాల సుస్థిర వినియోగం, జీవనరులు, పరిజ్ఞాన వినియోగం ద్వారా ఉత్పన్నమయ్యే ప్రయోజనాల గురించి 29 అక్టోబర్ 2010 తేదీనాటి జీవవైవిధ్య సదస్సు ప్రకారం జీవ వనరుల న్యాయోచిత పంపకానికి జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ క్రింద ఉదహరించిన నియమావళిని ఉద్దేశిస్తున్నది.

**సంక్షిప్త నామం, ప్రారంభం**

1) ఈ చట్టం జీవ వనరుల మరియు సంబంధిత పరిజ్ఞానం ప్రయోజనాల పంపక నిబంధనలు 2014కు సంబంధించి మార్గదర్శకాలుగా పిలవబడుతుంది.

2) ఇవి కేంద్ర ప్రభుత్వంచే అధీకృత రాజపత్రం ప్రకటన తేదీ నుండి అమలులోకి వస్తాయి.

## 1. సంప్రదాయక పరిజ్ఞానం లేదా పరిశోధన:

1) చట్టంలోని 3వ విభాగంలో (2)వ ఉప విభాగంలో చెప్పబడిన విధంగా ఎవరైనా ఒక వ్యక్తి జీవ వనరుల వినియోగం చేయదలిచిన / సంబంధిత సాంప్రదాయక పరిజ్ఞానాన్ని పరిశోధనకు ఉపయోగించినా లేదా జీవ పరిశీలన, జీవ వినియోగాన్ని పరిశోధించదలిచినా భారతదేశంలోని సంబంధిత పరిజ్ఞాన వినియోగం కోసం జీవవైవిధ్య నియమావళి 2004లోని ఫారం 1 ప్రకారం జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ (ఎన్.బి.ఎ)కు దరఖాస్తు చేయాలి.

2). ఆ దరఖాస్తును ఉప నిబంధన (1) ప్రకారం పరిశీలించి, సంతృప్తి చెందిన తరువాత ఎన్.బి.ఎ దరఖాస్తుదారునితో ప్రనయోజన పంపక ఒప్పందాన్ని చేసుకుంటుంది. నిర్దేశించిన ఉప నిబంధన ప్రకారం ఈ ఒప్పందంతో జీవ వనరుల వినియోగ పరిశోధనకు అనుమతించినట్లు అవుతుంది. అధిక మూల్యం గల జీవ వనరుల విషయంలో ఎన్.బి.ఎ మరియు దరఖాస్తుదారుడు ఒప్పుకున్న ప్రకారం ప్రయోజన పంపకంలో దరఖాస్తుదారుడు చెల్లించే నగదు గురించి ఒక షరతును విధించవచ్చును.

## 2. వాణిజ్య వినియోగానికి జీవ వనరుల సుస్థిర వినియోగం లేదా వాణిజ్య వినియోగానికి జీవ పరిశీలన, జీవ వినియోగ విధానం.

1. జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ కమిటీ (జె.ఎఫ్.ఎం.సి) / ఫారెస్ట్ డ్వెల్లర్ / గిరిజన వ్యవసాయదారు / గ్రామసభచే సాగుచేయబడుతున్న జీవ వనరులతో సహా ఏవైనా జీవ వనరులను ఎవరైనా వ్యక్తి వినియోగించదలచినా జీవవైవిధ్య నియమావళి 2004లోని ఫారం1 - ప్రకారం ఎన్.బి.ఎకు గాని లేదా రాష్ట్ర జీవవైవిధ్య మండలి (ఎస్.బి.బి)కి గాని సంబంధిత ఫారంలో దరఖాస్తు చేసుకోవాలి. ఆయా సందర్భాన్ని బట్టి ఈ నియమావళికి అనుబంధంగా ఫారం (A) 'ఎ' సూచించబడింది.

2. ఎన్.బి.ఎ గాని ఎస్.బి.బి గాని దరఖాస్తుదారుని దరఖాస్తును ఉప నిబంధన (1) ప్రకారం పరిశీలించి దరఖాస్తుదారునితో ప్రయోజన పంపకం ఒప్పందాన్ని చేసుకుంటుంది. ఈ ఒప్పందం ప్రకారం జీవ

వనరులను వాణిజ్య వినియోగానికి లేదా జీవ పరిశీలన మరియు జీవ వినియోగాన్ని వాణిజ్య వినియోగానికి సంబంధిత ఉప నిబంధన ప్రకారం వాడుకోవటానికి అనుమతించబడుతుంది.

## 3. జీవ వనరులను వాణిజ్య వినియోగానికి లేదా జీవ పరిశీలన మరియు జీవ వినియోగాన్ని వాణిజ్య వినియోగానికి ప్రయోజన పంపక విధానం.

1. జాయింట్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ కమిటీ (జె.ఎఫ్.యం.సి) / ఫారెస్ట్ డ్వెల్లర్ / గిరిజన వ్యవసాయదారు / గ్రామసభ మొదలైన వారితో ఎవరైనా దరఖాస్తుదారు లేదా వ్యాపారి / ఉత్పత్తిదారుడు ఏ విధమైన ముందస్తు ప్రయోజన పంపక లావాదేవీలోకి ప్రవేశించినట్లయితే ఈ వ్యక్తుల నుండి నేరుగా ఏ విధమైన జీవ వనరులను కొని ఉండకపోతే ప్రయోజన పంపక బాధ్యతలు ఆ వ్యాపారి మీద 1.0% నుండి 3.0% ఆయా జీవ వనరులు కొన్నవెలపై ఉంటుంది. మరియు జీవ వనరులు కొన్నవెలపై ప్రయోజన పంపక బాధ్యతలు ఉత్పత్తిదారుని మీద 3.0% నుండి 5.0% వరకు ఉంటుంది.

   సరఫరా విధానంలో కొనుగోలుదారుడు ప్రయోజన పంపకాన్ని తన తర్వాతి అమ్మకందారుతో పంచుకున్నట్లుగా సాక్ష్యాన్ని సమర్పించిన పక్షంలో కొనుగోలుదారుడి ప్రయోజన పంపక బాధ్యత కొన్న వెల భాగానికి మాత్రమే వర్తిస్తుంది. గానీ సరఫరా విధానంలోని వారికి ఈ లాభాలు పంపిణీ చేయబడవు.

2. ధరఖాస్తుదారుడు / వ్యాపారి / ఉత్పత్తిదారుడు ఎప్పుడైనా జాయింట్ పారెస్ట్ మెనేజ్‌మెంట్ కమిటీ (జె.ఎఫ్.యం.సి) / పారెస్ట్ డ్వెల్లర్/ గిరిజన వ్యవసాయదారు / గ్రామసభ మొదలయిన వారితో ఎదైనా ముందస్తు ప్రయోజన పంపకం లావాదేవీని కుదుర్చుకున్నట్లయితే మరియు సదరు వ్యక్తుల నుండి నేరుగా ఏదేని జీవ వనరులను కొనుగోలు చేస్తే, కొనుగోలుదారుడు వ్యాపారి అయితే అప్పుడు దరఖాస్తుదారునికి పంపక బాధ్యతలు 3.0% కంటే తగ్గరాదు. కొనుగోలుదారుడు ఉత్పత్తిదారుడు అయితే 5.0% కంటే తగ్గరాదు.

3. జీవ వనరులు అధిక విలువైనవి. ఉదాహరణ: గంధం కలప, ఎర్రచందనం మొదలైనవి అయిన సందర్భంలో వాటి ఉత్పత్తులపై ప్రయోజన పంపక విధానం ఎస్.బి.ఎ లేదా ఎస్.బి.బి నిర్ణయించిన ప్రకారం లేదా వేలం విధానంలో ముందస్తుగా 5.0% తగ్గకుండా చెల్లించడం ఆయా సందర్భాలను బట్టి జరగాలి. వినియోగానికి ముందే వేలంలో జీవ వనరును ప్రయోజనం పొందినవారు గాని, కొన్నవారు గాని సంబంధిత నిధికి సొమ్మును చెల్లించాలి.

**4. నిబంధన 2ను అనుసరించి వ్యాపార ప్రయోజనాలకు వినియోగించే జీవ వనరుల అమ్మకపు వెలపై ప్రయోజన పంపకం వెసులుబాటు:**

ఏదేని జీవ వనరును వ్యాపార ప్రయోజనానికి వినియోగించిన లేదా జీవ పరిశీలన మరియు జీవ వినియోగం వ్యాపార ప్రయోజనాలకు వాడుకుంటే దరఖాస్తుదారుడు ప్రయోజన పంపకం చెల్లింపును 0.1% నుండి 0.5% వరకు చెల్లించే విధానం క్రింద చూపించిన దశలవారీ శాతాల్లో ఫ్యాక్టరీ నుంచి నేరుగా (ex factory) ఉత్పత్తుల వార్షిక అమ్మకాలను బట్టి నిర్ణయించ బడుతుంది. ఈ ప్రయోజన పంపకం శాతాన్ని ఫ్యాక్టరీ నుంచి నేరుగా (ex factory) వార్షిక అమ్మకాల్లో ప్రభుత్వ పన్నులు మినహాయించి ఈ క్రింది విధంగా చూపబడింది.

| ఫ్యాక్టరీ నుంచి నేరుగా (Ex-factory) ఉత్పత్తుల వార్షిక అమ్మకపు మొత్తం | ప్రయోజన పంపక శాతం |
|---|---|
| 1,00,00,000 రూ॥ల వరకు | 0.1% |
| 1,00,00,001 రూ॥ల నుండి 3,00,00,000 వరకు | 0.2% |
| రూ॥ 3,00,00,000 కోట్లకు పైన | 0.5% |

**5. ఫీజుల వసూలు:**

జీవవైవిధ్య మెనేజ్‌మెంట్ కమిటీ (బి.ఎం.సి) తన ఆధీనంలోని ప్రాంతంలో ఉన్న జీవ వనరులను వాణిజ్య ప్రయోజనాలకు వినియోగించటానికి లేదా సేకరించటానికి చట్టంలోని 41వ విభాగంలోని (3)వ ఉప విభాగాన్ని అనుసరించి ఏదైనా ఫీజును నిర్ణయిస్తే ఆ ఫీజు చెల్లింపులు ఈ నియమావళి

ప్రకారం ఎన్.బి.ఎ / ఎస్.బి.బి వారికి చెల్లించే ప్రయోజన పంపక ఫీజులకు అదనంగా చెల్లించాలి.

## 6. జీవ వనరుల గురించిన పరిశోధన ఫలితాలను బదిలీ చేసే విధానం:

(1) భారతదేశంలో ఉన్న, సేకరించిన జీవ వనరులు లేదా భారతదేశం నుండి పొందిన జీవ వనరుపై ఏవైనా పరిశోధన లేదా సమాచారం ఆధారంగా ఏదైనా ఆవిష్కరణ ఫలితాలను ఎవరైనా చట్టంలోని 3వ విభాగంలో (2)వ ఉప విభాగంలో చెప్పబడిన వ్యక్తులకు నగదు ప్రయోజనాల నిమిత్తం లేదా ఇతర విధాలుగా గాని బదిలీ చేయాలంటే వారు,

ఎ) భారతదేశంలో ఉన్న లేదా భారతదేశం నుండి సేకరించిన జీవ వనరులకు సంబంధించిన పరిశోధనల ఫలితాలను ఏ కారణం చేతయినా బదిలీ చేయాలంటే జీవవైవిధ్య నియమావళి 2004లోని ఫారం 2 ప్రకారం NBAకి దరఖాస్తు చేయాలి.

బి) జీవ వనరు వినియోగానికి లేదా పరిశోధనలో చెప్పబడిన సంబంధిత సమాచారానికి ఎన్.బి.ఎ అనుమతి పొందినట్లుగా సాక్ష్యం చూపాలి.

ఈ విధమయిన సాక్ష్యం ఈ నిబంధన క్రింద చూపడం భారతీయ పౌరుడు లేదా భారతదేశంలో రిజిస్టర్ చేయబడిన సంఘం లేదా సంఘటిత సంస్థ లేదా విదేశీ ప్రమేయంతో పెట్టుబడిగాని, నిర్వహణ గాని లేని సంస్థలు దరఖాస్తుదారులయిన సందర్భంలో వర్తించదు.

సి) పరిశోధనా ఫలితాలను దరఖాస్తుదారుని అవగాహన మేరకు స్థిరమైన వ్యాపార విలువల గురించిన పూర్తి సమాచారం అందించాలి.

2) ఎన్.బి.ఎ ఉప నియమావళి (1) అనుసరించి దరఖాస్తులోని అంశాలు ఆమోదయోగ్యాలయినట్లయితే దరఖాస్తుదారునితో ప్రయోజన పంపక ఒప్పందాన్ని చేసుకుంటుంది. ఈ ఒప్పందం ఉప నిబంధన చెప్పిన దాని ప్రకారం పరిశోధనా ఫలితాల బదిలీకి ఆమోదించినట్లుగా భావించవచ్చు.

## 7. పరిశోధనా ఫలితాల బదిలీలో ప్రయోజన పంపకం విధానం:

నిబంధన 6 ప్రకారం పరిశోధనా ఫలితాల బదిలీ చేస్తున్నప్పుడు దరఖాస్తుదారుడు NBA చేసుకున్న ఒప్పందం ప్రకారం ఎన్.బి.ఎకు ఆయా నగదు / నగదేతర ప్రయోజనాన్ని అందించాలి.

దరఖాస్తుదారునికి ఎద్దైనా నగదు ప్రయోజనం లభించినట్లయితే, అటువంటి బదిలీల సందర్భంలో లభించిన నగదులో 3.0% నుండి 5.0% ఎన్.బి.ఎకు చెల్లించాలి.

## 8. మేధో సంపత్తి హక్కులు పొందే విధానం (IPR):

(1) భారతదేశంలోపల గాని, బయటగాని పరిశోధనా ఫలితంగా ఏదైనా నూతన ఆవిష్కరణను భారతదేశం నుండి లభించిన జీవ వనరుల గురించిన సమాచారానికి సంబంధించి ఎవరైనా మేధోసంపత్తి హక్కును పొందాలంటే జీవవైవిధ్య నిబంధనలు 2004లోని ఫారం 3 ప్రకారం NBAకు దరఖాస్తు చేసుకోవాలి.

అటువంటి సందర్భంలో దరఖాస్తుదారుడు చట్టంలోని 3వ విభాగంలో (2)వ ఉప విభాగంలో చెప్పబడిన ప్రకారం అర్హత కలిగి ఉండాలి. సంబంధిత జీవ వనరుల వినియోగానికి నూతన ఆవిష్కరణకు ఉపయోగించిన పరిశోధనకు సంబంధించిన సహ సమాచారానికి ఎన్.బి.ఎ ఆమోదించినట్లు సాక్ష్యాధారాన్ని చూపాలి.

ఎవరైనా వ్యక్తి మొక్కల పరిరక్షణ మరియు రైతుల హక్కుల చట్టం 2001 (53/2001) ప్రకారం ఏదైనా హక్కుకు దరఖాస్తు చేసుకుంటే అతనిని ఈ ఉప నిబంధన క్రింద మినహాయించవచ్చును.

1. ఎన్.బి.ఎ ఆ దరఖాస్తును పరిశీలించిన తరువాత ఉప నిబంధన (1) ప్రకారం దరఖాస్తుదారునితో ప్రయోజన పంపక ఒప్పందాన్ని చేసుకోవచ్చు. ఇది ఆ మేధోసంపత్తి హక్కుకు అనుమతించినట్లు భావించవచ్చు.

## 9. మేధోసంపత్తి హక్కు ప్రయోజన పంపకం విధానం:

(1) దరఖాస్తుదారుడు ఎన్.బి.ఎ (NBA) తో చేసుకున్న ఒప్పందం ప్రకారం పొందిన మేధోసంపత్తి హక్కును వాణిజ్యపరంగా వినియోగిస్తే అటువంటి నగదు లేదా నగదేతర ప్రయోజనాన్ని ఒప్పందం ప్రకారం NBAకు చెల్లించాలి.

(2) దరఖాస్తుదారుడు జీవ వనరును వినియోగం / ఉత్పత్తి / ఆవిష్కరణను వ్యాపారీకరణ చేస్తే ఫ్యాక్టరీ నుండి నేరుగా (ex factory) చేసిన వార్షిక అమ్మకాల్లోంచి ప్రభుత్వ పన్నులు మినహాయించి మిగిలిన మొత్తాలపై 0.2% నుండి 1.0% వరకు సంబంధిత తయారీ విధానాలను బట్టి నగదు పంపకం ఉండాలి.

(3) దరఖాస్తుదారుడు వినియోగాన్ని అదుపు చేసిన / ఉత్పత్తిని / నూతన ఆవిష్కరణను వ్యాపార నిమిత్తం మూడవ వ్యక్తికి అప్పగించినా తనకు అందిన ఫీజులో (లైసెన్స్ / అసైనీ ఫీజులతో సహా) ఎన్.బి.ఎకు 3.0% నుండి 5.0% వరకు చెల్లించాలి. దశల వారీగా అసైనీ / లైసెన్సీల నుండి వార్షిక గౌరవ పారితోషికంలో 2.0% నుండి 5.0% వరకు ఎన్.బి.ఎకు చెల్లించాలి.

## 10. మేధోసంపత్తి హక్కులను వాణిజ్యకరణ చేసే పనిలో దరఖాస్తుదారుని బాధ్యతలు:

(1) ఎవరైనా దరఖాస్తుదారుడు మేధోహక్కులు పొంది ఉంటే అతను భారతీయ పౌరుడు గానీ, భారతదేశంలో రిజిస్టర్ అయిన సంఘటిత సంస్థ, సంఘం లేదా వ్యవస్థ గానీ అయిఉండి, తన వాటా మూలధనం లేదా నిర్వహణలో భారతీయేతర వ్యక్తి భాగస్వామ్యం లేకుండా ఉండాలి. జీవ వనరుల వినియోగంలో సంబంధిత ఎస్.బి.బికి ముందస్తు సమాచారాన్ని ఎస్.బి.బి నిర్దేశిత ఫారంలో ఇవ్వాలి. జీవ వనరుల సంరక్షణాభివృద్ధి, సుస్థిరతని దృష్టిలో ఉంచుకుని ఎస్.బి.బి విధించే నిబంధనలు, షరతులేవైనా ఉంటే వాటికి లోబడి ఉండాలి.

(2) ఎవరైనా దరఖాస్తుదారుడు మేధోసంపత్తి హక్కులు పొంది ఉంటే, అతను గానీ, సంఘం లేదా సంస్థ లేదా చట్టంలోని 3వ భాగం (2)వ ఉపవిభాగం ప్రకారం ఏర్పడిన సంస్థగానీ జీవ వనరుల వినియోగానికి జీవవైవిధ్య నియమావళి 2004లోని ఫారం 1ను అనుసరించి ఎన్.బి.ఎకి దరఖాస్తు చేయాలి.

**11. జీవ వనరు లేదా సహ సంబంధ పరిజ్ఞానాన్ని పరిశోధనకు / వాణిజ్య వినియోగానికి మూడవ వ్యక్తికి బదిలీ చేసే విధానం:**

(1) నిబంధన 1 ద్వారా అనుమతింపబడిన జీవ వనరులను లేదా సహ సంబంధ పరిజ్ఞానాన్ని, పరిశోధనకు గానీ లేఖ వాణిజ్య వినియోగానికి ఎవరైనా మూడవ వ్యక్తికి బదిలీ చేయదలిస్తే జీవవైవిధ్య నియమావళి 2004లోని ఫారం 4 ప్రకారం ఎన్.బి.ఎకి దరఖాస్తు చేయాలి.

(2) ఉపనిబంధన (1) ప్రకారం ఎన్.బి.ఎ దరఖాస్తులోని అంశాలను అంగీకరిస్తే దరఖాస్తుదారునితో ప్రయోజన పంపక ఒప్పందం చేసుకోవచ్చు. తద్వారా నిర్దేశిత ఉపనిబంధన ప్రకారం వినియోగించిన జీవ వనరు లేదా సహసంబంధ పరిజ్ఞానాన్ని బదిలీ చేయటానికి ఆమోదించినట్లువుతుంది.

**12. లభించిన జీవవనరు / సహ సంబంధ పరిజ్ఞానాన్ని పరిశోధనకు లేదా వాణిజ్య వినియోగానికి ప్రయోజన పంపకం బదిలీ విధానం:**

(1)హక్కుదారునికి ఎన్.బి.ఎ కి జరిగిన మధ్య ఒప్పంద నిబంధనలనుసరించి హక్కుదారుడు సదరు నగదు / నగదేతర మొత్తాన్ని ఎన్.బి.ఎ (NBA) కి చెల్లించాలి.

(2) ప్రయోజన పంపకం కింద ఏదైనా నగదు / పరితోషికం బదిలీదారుని నుండి అందినట్లయితే ఒప్పందంలోని అంశాల మేరకు హక్కుదారుడు (బదిలీ చేసిన వ్యక్తి) ఎన్.బి.ఎకు 2.0% నుండి 5.0% వరకు (దశల వారీ విధానాన్ననుసరిస్తూ) చెల్లించాలి.

(3) హక్కుదారుడు, ఎన్.బి.ఎ (NBA) ల పరస్పర ఒప్పందం నిబంధనల

ప్రకారం జీవ వనరుకున్న అధిక విలువను బట్టి కూడా హక్కుదారుడు (up front payment) ఎన్.బి.ఎకు చెల్లించాలి.

**13. భారతీయ పరిశోధకులు/ప్రభుత్వ సంస్థలు భారతదేశం వెలుపల వాణిజ్య ప్రయోజనం లేని పరిశోధనలు/అత్యవసర పరిశోధనలు నిర్వహించడం:**

(1) చట్టంలోని 5వ విభాగంలో నిర్దేశించిన సంయుక్త పరిశోధనల గురించి మినహాయిస్తూ ప్రాథమిక పరిశోధనలకు ఎవరైనా భారతీయ పరిశోధకులు / ప్రభుత్వ సంస్థలు భారతదేశం వెలుపల జీవవనరులు తీసుకెళ్ళటానికి / పంపకానికి సంబంధిత నిబంధనలకు అనుబంధంగా ఉన్న ఫారం 'బి' ప్రకారం దరఖాస్తు చేయాలి.

(2) ఏదైనా ప్రభుత్వ సంస్థ జీవ వనరులను అత్యవసర అధ్యయనాలకు ఉదా॥ ఎపిడెమిక్స్ వంటి వాటికి పంపాల్సి వస్తే ఈ నిబంధనలకు అనుగుణంగా ఉన్న ఫారం 'బి' ప్రకారం దరఖాస్తు చేయాలి.

(3) అట్టి దరఖాస్తు అందిన 45రోజుల్లో ఎన్.బి.ఎ ఉపనిబంధన (1) లేదా (2) మేరకు దరఖాస్తులోని అంశాలు ఆమోదయోగ్యంగా ఉంటే అనుమతిని మంజూరు చేయాలి.

(4) ఉపనిబంధన (3) ప్రకారం ఎన్.బి.ఎ (SSB) చే ఆమోదం పొందాక, హక్కుదారుడు జీవ వనరులను దేశం వెలుపలకు తీసుకెళ్ళటానికి / పంపటానికి ముందు నమూనా రసీదు (వోచర్ స్పెసిమన్స్)ను అధీకృత జాతీయ రెపాజిటరీలలో డిపాజిట్ చేయాలి. ఈ డిపాజిట్ల సాక్ష్య ప్రతిపై ఎన్.బి.ఎ ఆమోదముద్ర పొందాలి.

**14. ప్రయోజన పంపక ఒప్పందం:**

(1) దరఖాస్తుదారుడు, ఎన్.బి.ఎ (NBA) / ఎస్.బి.బి (SSB) కలిసి బి.ఎమ్.సి / లబ్ధిదారు మొ॥వారితో సంప్రదించిన ప్రకారం ప్రయోజన పంపకం నగదు / నగదేతర విధానాలలో జరగవచ్చు. అటువంటి ప్రయోజన పంపకానికి వివిధ వెసులుబాట్లు అనుబంధం – 1లో చూపబడినవి.

(2) ప్రయోజన పంపక ఒప్పందం కొన్ని అంశాలపై ఆధారపడి ఉంటుంది.

అవి జీవ వనరుల వాణిజ్య వినియోగం, పరిశోధన మరియు అభివృద్ధి దశలు, పరిశోధనా ఫలాలకుండే సుస్థిర వినియమం (మార్కెట్). పరిశోధన మరియు అభివృద్ధికి అప్పటికే పెట్టుబడి పెట్టిన మొత్తము, ఉపయోగించిన సాంకేతిక విధానం, ఉత్పత్తిని అభివృద్ధి చేయటానికి పరిశోధన ప్రరంభించిన కాలపరిమితులు, నిర్ణీత దశలు, ఉత్పత్తిని వ్యాయపారీకరణ చేయటంలోని అవరోధాలు మొదలైనవి.

ప్రత్యేక రాయతీలను ఇచ్చే సందర్భాలుగా సాంకేతికత / ఉత్పత్తులు ఎపిడమిక్స్‌ను అదుపుచేసే దిశలో అభివృద్ధి చేయటం మానవ(జంతు) వృక్ష ఆరోగ్యాన్ని దెబ్బతీసే వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించటం మొదలైన వాటిని పరిశీలించాలి.

(3) చివరికి అందే ఉత్పత్తిలో ఒకటికన్నా ఎక్కువ జీవ వనరులుంటే ప్రయోజన పంపకం అదే విధానంలో కొనసాగించవచ్చు.

(4) ప్రతేక జీవ వనరు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఎస్.బి.బిల పరధిలోంచి సేకరించి ఉంటే పోగయిన ప్రయోజన నగదు మొత్తాన్ని సంబంధిత ఎన్.బి.ఎ (NBA) / ఎస్.బి.బి(SSB)లకు అదే నిష్పత్తిలో పంపకం చేయాలి.

## 15. ప్రయోజనాల పంపకం:

(1) పరిశోధనకు గానీ, వాణిజ్య వినియోగానికి గానీ, పరిశోధనా ఫలితాలను బదిలీ చేయటానికి గానీ, మేధోసంపత్తి హక్కులకు గానీ, ఎన్.బి.ఎ ఆమోదించిన సందర్భంలో, ప్రయోజన పంపిణీ విధానం ఈ క్రింది విధంగా ఉంటుంది.

ఎ) మొత్తం ప్రయోజనాల్లో 5.0% ఎన్.బి.ఎకి లభిస్తుంది. ఇందులో సగభాగాన్ని ఎన్.బి.ఎ ఖాతాలో ఉంచుకుని మిగిలిన సగాన్ని పాలనాపరమైన ఖర్చుల నిమిత్తం సంబంధిత ఎస్.బి.బి(SSB) కి పంపాలి.

బి) మొత్తం లాభాల్లో 95% సంబంధిత బిఎమ్‌సి(లు) / ఇతర

హక్కుదారులకు చెందుతుంది.

ఒప్పందంలోని నిబంధనల మేరకు జీవ వనరులు లేదా జీవ పరిజ్ఞానం ఒక వ్యక్తి లేదా వ్యక్తుల సముదాయం లేదా సంస్థల నుండి సేకరిస్తే లభించిన నగదును ఆయా వ్యక్తి / వ్యక్తుల సముదాయం / సంస్థలకు సరయిన పద్ధతిలో నేరుగా చెల్లించాలి.

ప్రయోజన హక్కుదారులు గుర్తించబడిని సందర్భాలలో అటువంటి నిధులను జీవ వనరుల వినియోగ సహకారానికి, పరిరక్షణకు, సదరు జీవ వనరు లభించిన స్థానిక ప్రజల జీవనోపాధికి ఉపయోగించాలి.

(2) ఈ నిబంధనలననుసరించి రాష్ట్ర జీవవైవిధ్య మండలి అనుమతించిన సందర్భాల్లో పోగయిన ప్రయోజనాల పంపక ఈ క్రింది విధంగా ఉండాలి. లభించిన ప్రయోజనాల్లో 5% మించకుండా పాలనా ఖర్చుల నిమిత్తం ఎస్.బి.బి వాటాగా పొందవచ్చును. మిగిలిన వాటాను సంబంధిత బి.యం.సికి / గుర్తింపబడిన ప్రయోజన హక్కుదారులకు అందజేయాలి.

ఏ వ్యక్తి / వ్యక్తుల సముదాయం / సంస్థలు గానీ గుర్తింపబడనప్పుడు ఆ నిధులను జీవ వనరుల పరిరక్షణా సహకారానికి, స్థిరీకరణకు అవిలంభించిన ప్రాంత స్థానిక ప్రజల జీవనోపాధికి ఉపయోగించాలి.

### 16. ఎన్.బి.ఎ NBA కి అందిన దరఖాస్తులపై చర్య విధానం:

(1) ప్రతి దరఖాస్తు అందులో కోరిన ప్రతులను జతపరచటంలో సహా అన్ని విధాలా సమాచారంతో నింపబడాలి.

(2) అస్పష్ట జవాబులు, అసంపూర్తి వివరాలు, ధృవీకరణ పత్రాలు మొ॥ లేకపోవటం వంటి కోరిన ప్రత్యేక సంబంధిత సమాచారం లేని అసంపూర్ణ దరఖాస్తులు దరఖాస్తుదారులకు త్రిప్పి పంపబడతాయి.

(3) దరఖాస్తును అన్ని విధాలా పూర్తి సమాచారంతో నింపి, నిర్ణీత ఫీజు

అందినప్పుడు మాత్రమే దరఖాస్తుపై చర్య తీసుకునే ప్రత్యేక కాలపరిమితి తేదీ మొదలవుతుంది.

(4) దరఖాస్తులో పేర్కొనబడిన ఏ రహస్య సమాచారాన్నైనా కావాలని గానీ, తెలియక గానీ సంబంధించిన ఏ వ్యక్తికైనా తెలియజేయకూడదు.

(5) ఏ జీవ వనరు సేకరణకు (వృక్షాలు/జంతువులు/వాటి భాగాలు/ సంబంధిత జన్యు పదార్థాలు/ వాటి నుంచి లభించిన వాటిలో సహా) అయినా దరఖాస్తును పరిశీలించేటప్పుడు ఎన్.బి.ఎ ఈ క్రింది అంశాలను పరిగణలోనికి తీసుకుంటుంది. అవి:-

1) వ్యవసాయ రంగానిదా లేదా గృహ సంబంధమైనదా లేదా మృగసంబంధమైనదా:

2) అరుదైనదా (ఎన్‌డెమిక్) ప్రమాదకరమైనదా / హెచ్చరించబడిన జాతికి చెందినదా:

3) ప్రాకృతిక నివాసుల వంటి ప్రాథమిక సేకరణదారుల నుండి నేరుగా లభించిందా లేదా వ్యాపారుల వంటి మధ్యవర్తుల నుంచి సేకరించింది:

4) (ఎక్స్-సిటు) పరిస్థితుల్లో పెంపొందించబడిందా లేదా పరిరక్షించ బడిందా:

5) స్థానిక ప్రజల జీవనోపాధికి అధిక విలువైనదా / ప్రాముఖ్యత కలిగి ఉన్నదా:

6) ఆనాటి అమలులో ఉన్న చట్టప్రకారం నిషేధించబడిందా:

7) చట్టంలోని 40వ విభాగం ప్రకారం మినహాయింపు పొందిందా:

8) భారతదేశం ఒప్పంద దారుగా ఉన్న ఆహారం మరియు వ్యవసాయ నిమిత్తం వృక్ష జన్యు వనరుల అంతర్జాతీయ ఒప్పందంలోని (ITPGRFA) అనుబంధం 1లోని జాబితాలో గల పంటల్లో ఉన్నదా:

9) అంతరిస్తున్న జాతుల అంతర్జాతీయ వర్తకం (CITES) గురించిన విధానంలోని అంశాలలో చేరి ఉన్నదా:

(6) జీవనవనరుల సంబంధిత పరిజ్ఞానం వినియోగ దరఖాస్తులపై ఎస్.బి.ఎ (NBA)ఇక నిర్ణయం తీసుకునేటప్పుడు ఆయా జీవ వనరులు / పరిజ్ఞానం లభించే పరిధికి సంబంధించిన ఎస్.బి.బిలు, బి.ఎమ్.సిలను సంప్రదించాలి.

(7) జీవవైవిధ్య నియమావళి 2004లోని 16వ నిబంధనలో పేర్కొన్న కారణాలకు లోబడి జీవ వనరుల సేకరణ కోరే దరఖాస్తులను ఎన్.బి.ఎ తిరస్కరిస్తుంది.

(8) దరఖాస్తు అందిన తర్వాత ఎన్.బి.ఎ కావలసిన దర్యాప్తు చేసుకోవచ్చు. అవసరాన్ని బట్టి ఈ పనికి ఏర్పాటు చేయబడిన నిపుణుల కమిటీని సంప్రదించవచ్చును.

(9) 8వ ఉప మార్గదర్శకంలో చెప్పబడినట్లు అటువంటి దర్యాప్తు / మరియు లేదా సంప్రదింపులపై ఆధారపడి ఎన్.బి.ఎ దరఖాస్తును ఆమోదింపవచ్చును లేదా తిరస్కరించవచ్చును.

ఎన్.బి.ఎ దరఖాస్తును తిరస్కరించినప్పుడు ఆ తిరస్కారాన్ని నమోదు చేసే ముందు దరఖాస్తుదారుడ్ని వినటానికి ఒక అవకాశాన్ని ఇవ్వాలి.

(10) ఎన్.బి.ఎ ఆమోదం సంబంధిత అధీకృత అధికారి సంతకంతో దరఖాస్తుదారుడు లేదా ఇతర సంబంధీకులలో లిఖిత పూర్వకంగా ఉండాలి.

13వ మార్గదర్శకం ప్రకారం వాణిజ్యేతర పరిశోధన లేదా భారతదేశం వెలుపల భారతీయులు జరిపే అత్యవసర పరిశోధనకు / ప్రభుత్వ సంస్థలకు ఎన్.బి.ఎ లిఖిత ఒప్పందం లేకుండా అనుమతించవచ్చును.

(11) జీవవైవిధ్య నియమావళి 2014లోని 15వ నిబంధనలో పేర్కొనబడిన కారణాల దృష్ట్యా ఏదైనా ఆరోపణ ఆధారంగా గానీ లేదా తనకు తానుగా కానీ ఎన్.బి.ఎ ఇచ్చిన వినియోగ లిఖిత ఒప్పంద అనుమతిని రద్దు చేయవచ్చును.

(12) దరఖాస్తుదారుడు తన దరఖాస్తును వెనక్కి తీసుకొనటానికి కోరినా, ఎన్.బి.ఎ వెనక్కి తీసుకొనటానికి కోరినా, ఎన్.బి.ఎ అడిగే ప్రశ్నలకు నిర్ణీత కాలంలో జవాబులు ఇవ్వలేకపోయినా ఎన్.బి.ఎ అట్టి దరఖాస్తులను ముగించవచ్చును. లేదా అవసరమనిపిస్తే నిబంధనల మేరకు తగిన చర్య తీసుకొనవచ్చును.

ఇలా జరిగినప్పుడు దరఖాస్తుదారుడు తన దరఖాస్తును పునరుద్ధరించ దలిస్తే, ఆ వ్యక్తి నిర్దేశిత రుసుముతో కొత్త దరఖాస్తును ఇవ్వవలయును.

**గమనిక:** జీవ వనరులు / సహసంబంధిత పరిజ్ఞాన వినియోగానికి దరఖాస్తులు, వారిని పూరించటానికి మార్గదర్శకాలు, ఒప్పందం ఫారాలు, ఎన్.బి.ఎ వెబ్‌సైట్ www.nbaindia,org లో లభించును.

## 17.ఎన్.బి.ఎ లేదా ఎస్.బి.బి అనుమతికి మినహాయింపబడిన కొన్ని కార్యక్రమాలు లేదా వ్యక్తులు:

ఈ క్రింది కార్యక్రమాలకు లేదా వ్యక్తులకు ఎన్.బిఎ లేదా ఎస్.బి.బి అనుమతి అవసరం లేదు:

ఎ) పరిశోధనకు లేదా భారతదేశంలోని పరిశోధనలో జీవ సర్వే మరియు జీవ వినియోగ ప్రయోజనాలకు జీవ వనరుల సహసంబంధ పరిజ్ఞానాన్ని దేశంలో గానీ, దేశం నుంచి తీసుకున్న భారతీయ పౌరులు లేదా సంస్థలు వినియోగించినా.

బి) సమాచారానికి సంబంధించి జీవ వనరుల బదిలీ లేదా పరస్పర బదిలీలకు సంబంధించిన సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులైతే అవి సంబంధిత రాష్ట్ర / కేంద్ర ప్రభుత్వ శాఖల ఆమోదం పొందినట్లయితే అటువంటి సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం జారీచేసిన విధాన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్న యెడల:

సి) జీవ వనరుల పెంపకం దారులు మరియు వ్యవసాయదారులతో సహా స్థానిక ప్రజలు, సమూహాలు, మేధోసంపత్తి హక్కులు పొందటానికి కాకుండా వెయిడ్స్ మరియు వైద్యులు, ఇండిజెనస్ వైద్య ప్రాక్టీసుదారులు.

డి) భారతదేశంలో జీవ వనరుల వినియోగానికి ఏదైనా వ్యవసాయంలో పెంపుదల విధానాలు లేదా సంప్రదాయక విధానాలు, ఉద్యానవన తోటలు,

కోళ్ళఫారాలు, డైరీ ఫారాలు, పశుపోషణ లేదా తేనెటీగల పెంపకం.

ఈ) ఏదైనా సదస్సు లేదా వర్క్‌షాప్‌లో పరిశోధనా పత్ర సమర్పణ, లేదా పరిజ్ఞాన పరివ్యాప్తి జరిగితే కాలానుగుణంగా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను బలపరిచేవిగా ఉండే అటువంటి ప్రచురణలు:

ఎఫ్) వృక్ష, జంతు జాతుల్లో గుర్తించలేని, భౌతికంగా విడగొట్టలేని రూపాల్లో ఉంటే పదార్థ ఉత్పత్తులు భాగాలు, విలువైన ఉత్పత్తుల అంచనా:

జి) చట్టంలోని 40వ విభాగం ప్రకారం కేంద్ర ప్రభుత్వం సాధారణ వ్యాపార వస్తువులుగా గుర్తించిన జీవ వనరులు:

(ఎఫ్.నెం.ఎన్.బిఎ/టెక్/2/11)

**హేమపాండే,** చైర్మన్

## ఫారం ఎ

(నిబంధన 2 చూడండి)

**దరఖాస్తుదారుడు జీవ వనరుల వినియోగానికి స్వయంగా ప్రకటించవలసిన సమాచారం.**

ప్రతిపాదించబడిన జీవ వనరు సాధారణ పేరు ..........................................................

శాస్త్రీయనామం ..........................................................................................

వ్యాపారీకరించే వృక్షాలు లేదా జంతువులు లేదా వాటి సంబంధిత భాగాలు ....................

సేకరణకు ప్రత్యేక కారణం .................................................. ................................

| సేకరించే స్థలం / మూలపదార్థం | కిలోలలో పరిమాణం | యూనిట్ ప్రకారం ధర | రాష్ట్ర జీవవైవిధ్య మండలి | కొనుగోలుదారుడు/ వాడకందారుల అంచనా (తెలిస్తే) |
|---|---|---|---|---|
| | | | | |

స్థానిక సంస్థ/బి.ఎమ్.సిల గుర్తించబడిన జాబితా జతపరచాలి.

## ప్రమాణపత్రం (Undertaking)

1. నేను ఎ.బి.ఎస్ మార్గదర్శకాలు, నిబంధనలు, నియమాలను చదివి అర్థం చేసుకున్నాను. జీవ వనరుకు వర్తించే సంబంధిత చట్టపరమైన అంశాలకు విధేయుడుగా ఉంటాను.
2. చెప్పబడిన ప్రయోజనాల్లో ఏదైనా మార్పులు చేసేముందు ఎన్.బి.ఎ/ఎస్.బి.బి అనుమతి పొందగలను.
3. ఎన్.బి.ఎ/ఎస్.బి.బి కోరిన వెంటనే సంబంధిత రికార్డులను సమర్పించటం / అందుబాటులో ఉంచటం చేయగలను.
4. ఈ పత్రంలో ఇచ్చిన సమాచారం సత్యమైనది. నిజమైనదనీ ఏదైనా అబద్ధపు / తప్పు సమాచారం గానీ నిజాలను దాచటం గాని జరిగితే నేను శిక్షార్హుడను.

**స్థానం:** **సంతకం**

**తేదీ:** వ్యాపారి పేరు/కంపెనీ / ఉత్పత్తిదారుడు/ అధీకృత రిప్రజెంటేటివ్

పూర్తి చిరునామా / వ్యాపారి / కంపెనీ/ ఉత్పత్తిదారుడు

ఫోన్ నెం. ఇ-మెయిల్ చిరునామాతో

# ఫారం బి

(13వ నిబంధన చూడండి)

జీవ వనరుల వినియోగానికి భారతీయ పరిశోధకులు దేశం వెలుపల జరిపే వాణిజ్యేతర పరిశోధన లేదా అత్యవసర ప్రయోజనాలకు జరిపే పరిశోధన/ ప్రభుత్వ సంస్థలు.

| | |
|---|---|
| 1. దరఖాస్తుదారుని పేరు (భారతీయ పరిశోధకుడు/ప్రభుత్వ సంస్థ) | |
| 2. పూర్తి చిరునామా | |
| ఎ. శాశ్వత చిరునామా | |
| బి. ప్రస్తుత చిరునామా | |
| 3. భారతీయ సంస్థ పేరు, చిరునామా | |
| 4. భారతదేశంలో పనిస్థానంలోని పర్యవేక్షకుని పేరు లేదా ప్రధాన సంస్థ | |
| 5. ప్రతిపాదిత పరిశోధనకు మార్గదర్శకులు/జీవ వనరు అందుకునే సంఘం పేరు, సంప్రదించవలసిన వివరాలు | |
| 6. త్రిపాదిత పరిశోధనకు మార్గదర్శకులు/ జీవ వనరు పొందేవారు, పర్యవేక్షకులు లేదా ప్రధాన సంస్థ వివరాలు | |
| 7. ప్రతిపాదిత పరిశోధనను బలపరిచే ద్రవ్య సహాయం చేసే ఏజెన్సీ పేరు | |
| 8. పరిశోధన గురించి క్లుప్త వివరాలు | |
| 9. పరిశోధనకు పంపేవి/లేదా వెంట తీసుకొని వెళ్ళే ప్రతిపాదిత జీవ వనరుల వివరాలు | |
| 1) జీవ వనరు పేరు (శాస్త్రీయ/సాధారణ పేరు) | |
| 2) సేకరణ స్థలం (గ్రామం/మండలం/జిల్లా /రాష్ట్రం) | |
| 3) కావలసిన పరిమాణం | |
| 4) పరిశోధనా కాలం | |
| 10. అది అత్యవసర కారణమైతే, పూర్తి వివరాలు | |

స్వంత సంతకం చేసిన చిరునామా/పాన్ కార్డ్/పాస్‌పోర్ట్/ఆధార్ కార్డ్ మొ॥

# ప్రమాణపత్రం

..........................అనబడే నేను .................................... వారి కుమారుడు / కుమార్తె / భార్య / భర్తగా .................................... వయస్సు గలిగి ........... చిరునామాలో .................................... చోట నివసిస్తూ ................................ నెంబరుగల శాశ్వత గుర్తింపు (పాన్ కార్డు / ఆధార్ కార్డు / పాస్‌పోర్ట్ మొ॥) కలిగి పైన చెప్పిన పూర్తి సమాచారం నిజమని ధృవీకరిస్తున్నాను. ఎన్.బి.ఎ అనుమతి లేకుండా ఏ జీవ వనరును నా వాటాదారు సౌకర్యార్థం గానీ / లాబరేటరీకి గానీ ఇవ్వను / అందుబాటులో ఉంచను / కొంతభాగంగా కూడా ఇవ్వను/ వదిలిపెట్టను. ఈ పరిశోధన/ సంయుక్త ప్రణాళికలో ఉపయోగించిన ఏ జీవ వనరు మీదగానీ, సహసంబంధిత పరిజ్ఞానం మీదగానీ నేను, నా పర్యవేక్షకుడు, సంయుక్త వాటాదారు, వ్యక్తిగతంగా గానీ, సమూహంగాగానీ వ్యాపార ప్రయోజనాలకుగానీ, ఏ విధమైన మేధోసంపత్తి హక్కును గానీ కోరమని ప్రకటిస్తున్నాము. అటువంటి సందర్భం ఏర్పడితే జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థకు ముందస్తు అనుమతికి దరఖాస్తు చేయగలము. ఈ కర్యాచరణలోంచి ఒనగూడే ఉత్పత్తి ఫలితాలు, ఇతర ఫలితాలను, పరిశోధనా కాలంలో గానీ తర్వాతగానీ సంబంధిత పత్రాలు, ప్రచురణల కాపీలతో సహా ఎన్.బి.ఎతో పంచుకోగలము.

తేదీ .........................                    సంతకం ..........................

స్థలం ........................

## పర్యవేక్షకుడు/సంస్థ అధికారి ప్రకటన

.............................. అనబడే నేను ......................లో (సంస్థ పేరు) ............................గా పనిచేస్తూ శ్రీ / శ్రీమతి / డా/ కుమారి ................................ సమర్పించిన సమాచారం నిజమనీ, యదార్ధమనీ ధృవీకరిస్తున్నాము.

తేదీ ........................ సంతకం .........................

స్థలం ....................... హోదా ............................

అధికారిక ముద్ర ..................

# అనుబంధం 1

## పారదర్శక సమన్యాయ ప్రయోజన పంపకం - విధానాలు

దరఖాస్తుదారుడు ఎన్.బి.ఎ పరస్పరం అంగీకరించిన ఒప్పందాల మేరకు వివిధ అంశాల వారీగా జీవవైవిధ్య నియమావళి 2004లోని విభాగం 20లోని ఉప విభాగం (3)లోని సౌకర్యాలననుసరించి ఒకరుగానీ అంతకంటే ఎక్కువ మంది గానీ దరఖాస్తు చేయటానికి ఈ క్రింది విధానాలు ఉన్నాయి. ఇవి సూచనామాత్రమైనవి. ఎన్.బి.ఎ కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి అనుమతించిన ప్రకారం ఇతర విధానాలు కూడా అనుసరించవచ్చును.

**(ఎ) నగదు ప్రయోజన విధానాలు:**

1) ముందస్తు (Upfront) చెల్లింపు
2) ఒకేసారి చెల్లింపు
3) దశలవారీ చెల్లింపులు
4) లభించిన గౌరవ పారితోషికం, ప్రయోజనాలలో వాటా
5) లైసెన్సు ఫీజుల్లో వాటా
6) జాతీయ, రాష్ట్రీయ, స్థానిక జీవవైవిధ్య నిధికి చందా
7) భారతదేశంలో పరిశోధనకు/అభివృద్ధికి నిధి కేటాయింపు
8) భారతీయ సంస్థలు, కంపెనీలతో సంయుక్త ప్రణాళికలు
9) సంబంధిత మేధోసంపత్తి హక్కులకు సంయుక్త యాజమాన్యం.

## బి) నగదేతర ప్రయోజన విధానాలు:

1) స్థిరీకరణోపయోగ విధానాల్లో శిక్షణా, పని సంబంధిత సంరక్షణను పెంపొందించే విధానానికి కావలసిన వ్యవస్థ ఏర్పాటుతో సహా సంస్థాగత శక్తిని సమకూర్చుట, జీవ వనరుల స్థిరమైన వాడకం.

2) భారతీయ సంస్థలు/వ్యక్తులు/వ్యవస్థలతో సాంకేతిక బదిలీ లేదా పరిశోధన, అభివృద్ధి పలితాల బదలాయింపు.

3) భారతదేశంలోని సాంకేతికాభివృద్ధిని, సాంకేతిక బదలాయింపును బలపర్చడం లేదా భారతదేశంలోని సంస్థలు/వ్యక్తులు/వ్యవస్థలతో భాగస్వామ్య పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలు.

4) భారతదేశంలోని విద్య, శిక్షణకు సంబంధించి జీవ వనరుల స్థిరీకరణ పరిరక్షణకు దోహదం చేయటం/ భాగస్వామ్యం వహించటం.

5) ఉత్పత్తి ప్రాంతం, పరిశోధన, అభివృద్ధి విభాగాలు, జీవ వనరు లభించిన ప్రాంతంలో జాతుల పరిరక్షణ, స్థిరీకరణ కార్యక్రమాలు, స్థానిక ప్రజలకు స్థానిక ఆర్థికత, ఆదాయ పెంపుకు దోహదం.

6) జీవవైవిధ్య ఉపయోగంలో జీవ వనరుల ఆవిష్కరణ (వర్గీకరణ) అధ్యయనాలతో సహా పరిరక్షణ, స్థిరీకరణకు శాస్త్రీయ సమాచారాన్ని పంచుకోవటం.

7) భారతదేశంలో ముఖ్యావసరాలైన ఆహారం, ఆరోగ్యం, జీవనోపాధి సంరక్షణకు అవసరమైన జీవ వనరుల పరిశోధన చేయటం.

8) జీవ వనరులు సరఫరా చేసే భారతీయ సంస్థలు/ వ్యక్తులు/ ముఖ్యంగా ప్రాంతాలు/జాతులు/తెగల వారికి ఉపకారవేతనాలు/ ప్రోత్సాహకాలు (Bursaries) వంటి ఆర్థిక సహాయాన్ని అందించటం.

9) ప్రయోజనదారుల లబ్దిని పరిపుష్టి చేయటానికి (Venture Capital) ఉమ్మడి పెట్టుబడిని ఏర్పాటు చేయటం.

10) ఎన్.బి.ఎ నిర్దేశాల ప్రకారం ప్రయోజనదారులకు ద్రవ్య పరిహారంగానీ ఇతర ద్రవ్యేతర ప్రయోజనాలు గానీ చెల్లించటం.

-oOo-

# The Gazette of India

## EXTRAORDINARY

PART II—Section 3—Sub-section (i)

PUBLISHED BY AUTHORITY

## MINISTRY OF ENVIRONMENT, FORESTS AND CLIMATE CHANGE

(National Biodiversity Authority)

## NOTIFICATION

New Delhi, the 21st November, 2014

**G.S.R 827.—**In exercise of the powers conferred by section 64 read with sub-section (1) of section 18 and sub-section (4) of section 21 of the Biological Diversity Act, 2002 (18 of 2003), hereinafter referred to as the Act, and in pursuance of the Nagoya Protocol on access to genetic resources and the fair and equitable sharing of benefits arising from their utilization to the Convention on Biological Diversity dated the 29th October, 2010, the National Biodiversity Authority hereby makes the following regulations, namely —

**Short title and commencement —**

(1) These regulations may be called Guidelines on Access to Biological Resources and Associated Knowledge and Benefits Sharing Regulations, 2014.

(2) They shall come into force on the date of their publication in the Official Gazette.

**1. Procedure for access to biological resources and/ or associated traditional knowledge for research or bio-survey and bio-utilization for research. —**

(1) Any person referred to under sub-section (2) of section 3 of the Act, who intends to have access to biological resources and/ or associated

traditional knowledge for research or bio-survey and bio-utilization for research shall apply to the National Biodiversity Authority (NBA) in Form I of the Biological Diversity Rules, 2004 for obtaining access to such biological resource and/ or associated knowledge, occurring in India.

(2) The NBA shall, on being satisfied with the application under sub-regulation (1), enter into a benefit sharing agreement with the applicant which shall be deemed as grant of approval for access to biological resource for research referred to in that sub-regulation:

Provided that in case of biological resources having high economic value, the agreement may contain a clause to the effect that the benefit sharing shall include an upfront payment by applicant, of such amount, as agreed between the NBA and the applicant.

**2. Procedure for access to biological resources, for commercial utilization or for bio-survey and bio-utilization for commercial utilization. —**

(1) Any person who intends to have access to biological resources including access to biological resources harvested by Joint Forest Management Committee (JFMC)/ Forest dweller/ Tribal cultivator/ Gram Sabha, shall apply to the NBA in Form-I of the Biological Diversity Rules, 2004 or to the State Biodiversity Board (SBB), in such form as may be prescribed by the SBB, as the case may be, along with Form 'A' annexed to these regulations.

(2) The NBA or the SBB, as the case may be, shall, on being satisfied with the application under sub-regulation

(1) enter into a benefit sharing agreement with the applicant which shall be deemed as grant of approval for access to biological resources, for commercial utilization or for bio-survey and bio-utilization for commercial utilization referred to in that sub-regulation.

**3. Mode of benefit sharing for access to biological resources, for commercial utilization or for bio-survey and bio-utilization for commercial utilization.—**

(1) Where the applicant / trader/ manufacturer has not entered into any prior benefit sharing negotiation with persons such as the Joint Forest Management Committee (JFMC)/ Forest dweller/ Tribal cultivator/

Gram Sabha, and purchases any biological resources directly from these persons, the benefit sharing obligations on the trader shall be in the range of 1.0 to 3.0% of the purchase price of the biological resources and the benefit sharing obligations on the manufacturer shall be in the range of 3.0 to 5.0% of the purchase price of the biological resources:

Provided that where the trader sells the biological resource purchased by him to another trader or manufacturer, the benefit sharing obligation on the buyer, if he is a trader, shall range between 1.0 to 3.0% of the purchase price and between 3.0 to 5.0%, if he is a manufacturer:

Provided further that where a buyer submits proof of benefit sharing by the immediate seller in the supply chain, the benefit sharing obligation on the buyer shall be applicable only on that portion of the purchase price for which the benefit has not been shared in the supply chain.

(2) Where the applicant/ trader/ manufacturer has entered into any prior benefit sharing negotiation with persons such as the Joint Forest Management Committee (JFMC)/ Forest dweller/ Tribal cultivator/ Gram Sabha, and purchases any biological resources directly from these persons, the benefit sharing bligations on the applicant shall be not less than 3.0% of the purchase price of the biological resources in case the buyer is a trader and not less than 5.0% in case the buyer is a manufacturer.

(3) In cases of biological resources having high economic value such as sandalwood, red sanders, etc. and their derivatives, the benefit sharing may include an upfront payment of not less than 5.0%, on the proceeds of the auction or sale amount, as decided by the NBA or SBB, as the case may be, and the successful bidder or the purchaser shall pay the amount to the designated fund, before accessing the biological resource.

**4. Option of benefit sharing on sale price of the biological resources accessed for commercial utilization under regulation 2 —**

When the biological resources are accessed for commercial utilization or the bio-survey and bio-utilization leads to commercial utilization, the

applicant shall have the option to pay the benefit sharing ranging from 0.1 to 0.5 % at the following graded percentages of the annual gross ex-factory sale of the product which shall be worked out based on the annual gross ex-factory sale minus government taxes as given below:-

| Annual Gross ex-factory sale of product | Benefit sharing component |
|---|---|
| Up to Rupees 1,00,00,000 | 0.1 % |
